విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 22, ఫిబ్రవరి 2023

కార్మికులకు రావలసిన బెనిఫిట్స్‌ను విడుదల చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం భవన ఇతర నిర్మాణ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా 1996లో అప్పటి ప్రభుత్వం భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ఒక సంక్షేమ చట్టాన్ని రూపొందించిందని, 2008లో ఆ చట్టాన్ని ఒక రూపకల్పనతో కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఆ నిధులపై కన్నేసి కాజేయాలనే ప్రయత్నాన్ని ట్రేడ్ యూని యన్‌గా అడ్డుపడడం వలన కొంతవరకు కార్మికులకు ప్రమాద మరణాలకు సహజ మరణాలకు, మ్యారేజ్ కానుక మేటినేట్ తదితర బెనిఫిట్ లు కొంతవరకు వచ్చేవి కానీ ఇప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరం అయిందని, భవన ఇతర నిర్మాణ కార్మికులకు రావలసిన ఏ ఒక్క బెనిఫిట్ కూడా ఇవ్వలేదన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న 1600 కోట్ల నిధులను పూర్తిగా మిగతా అవసరాలకు వాడుకొని కార్మికులను అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కార్మిక కార్యాలయంలో కార్మికులు పెట్టుకున్న బెనిఫిట్ల అప్లికేషన్లను పరిశీలించి త్వరగా వారికి అందే విధంగా చూడాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భవన ఇతర నిర్మాణ కార్మికులు వచ్చే ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారన్నారు.

యాగంటిలో భక్తి శ్రద్ధలతో శివదీక్ష విరమణ

విశాలాంధ్ర - బనగానపల్లె : మహాశివరాత్రి ఉత్సవాల భాగంగా ఐదవ రోజున మంగళవారం యాగం టి ఉమామహేశ్వర స్వామి శివదీక్ష విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మండల, అర్ధ మండల శివదీక్ష చేపట్టిన శివ స్వాములు తమ సమీపంలోని ఆలయాల్లో ఇరుమడి ధరించి పాదయాత్రగా బయలుదేరి యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో ఇరుముడి దించి, మాలవిసర్జన చేసి శివదీక్ష విరమించారు. ఈ దీక్ష విరమణలో పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు డైరెక్టర్, శివస్వామి దీక్షకు అంకురార్పణ చేసిన గురుస్వామి కాటసాని రాంభూపాల్ రెడ్డి పాతపాడు వద్ద దేవస్థానం ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ఇరుముడి ధరించి అక్కడి నుంచి పాదయాత్రగా యాగంటి క్షేత్రం చేరుకొని స్వామి సన్నిధిలో ఇరుముడిని దించి మాలధారణ మాల విసర్జన చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమా మహేశ్వరమ్మ వారి తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డిలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి నాయనా ఆశ్రమం వ్యవస్థాపకుడు కాశినాయన శిష్యుడు గణపతినాయన, నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, ట్రెజరర్ వై రామారెడ్డి, ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

ప్రాక్టికల్స్ పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు

విశాలాంధ్ర - నంద్యాల : ప్రాక్టికల్స్ పేరుతో ప్రవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు దోపిడీ చేస్తున్నాయని ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఆరోపించారు. జిల్లా సీపీఐ కార్యాలయంలో జరిగిన ఎఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ నిన్నటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్స్‌లలో ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు కేవలం ధనార్జనే ధ్యేయంగా ప్రాక్టికల్స్ నిర్వహిస్తూ, ఎటువంటి పరికరాలు లేకుండా తూతూ మంత్రంగా ల్యాబ్‌లను నిర్వహిస్తూ, ప్రాక్టికల్స్ నిర్వహించడానికి వచ్చినటువంటి అధికారులను డబ్బుతో మేనేజ్ చేస్తూ, తూతూ మంత్రంగా ప్రాక్టికల్స్‌ల నిర్వహిస్తున్నారని,ఒక్కో విద్యార్థి నుంచి ప్రాక్టికల్స్ ఫీజుల పేరుతో 2000నుండి 3000వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించా రూ. డబ్బులు ఇవ్వని విద్యార్థులను మిమ్మల్ని ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఆర్ఐఒ, డివిఇఓ స్పందించి ఎటువంటి పరికరాలు లేకుండా ల్యాబ్‌లను నిర్వహిస్తూ సొమ్ము చేసుకో వడానికి ప్రయత్నం చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే ప్రాక్టికల్స్ కేంద్రాల ఎదుటనే ఎఐఎస్ఎఫ్‌గా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఎఐఎస్ఎఫ్ నంద్యాలపట్టణ ఆర్గనైజింగ్‌కార్యదర్శి మనోహర్, నాయకులు లోకేష్, స్వామి, పరమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర - డోన్ : వాహన యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డోన్ ఆర్టీవో క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం సిఐఎస్ఎఫ్ సెక్యూరిటీ గా మైసూర్ నుండి నాగపూర్‌కి వెళ్తున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన బ్యాంకు నగదుతో ఉన్న కంటైనర్ ఆయన టోల్గేట్ దగ్గర ఆపి తనిఖీ చేశారు. రెండు వాహనాలను టాక్స్ పెర్మినేషన్ లేకుండా,సరైన పత్రాలు లేకుండా తిరుగుతుండడంతో 30,740 జరిమాన విధించినట్లు తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అద్దెకు తీసుకొని నడుపు తున్న ప్రైవేట్ వాహనాలకు ప్రభుత్వ నిబంధనలకు సంబంధించిన అన్ని పత్రాలు సరైన పద్ధతిలో ఉండాలన్నారు.వాటి కాలం చెల్లిన అలాగే తిరుగుతున్నట్లయితే అటువంటి వాహనాలు తప్పకుండా సీజ్ చేయ బడుతాయని ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.

కార్యకర్తకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ఉయ్యాలవాడ ఒకటవ అంగన్ వాడి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కార్యకర్త త్రిపురమ్మ జనవరి 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ మేరకు మండలంలోని పుచ్చకాయలపల్లె అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన సెక్టార్ సమావేశంలో త్రిపురమ్మను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ శైలజ, మండలంలోని కార్యకర్తలందరూ శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలలో తల్లి, బిడ్డ సంరక్షణ కొరకు ప్రభుత్వం వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం అమలు చేస్తూ ఉందన్నారు. ఆయా కేంద్రాల పరిధిలోని శారీరక, మానసిక ఎదుగుదల లోపించిన చిన్నారులను గుర్తించి వారికి అదనంగా పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ఆమె కార్యకర్తలకు సూచించారు.

ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల(ఎస్‌సి)ఉపాధ్యాయులు బి.సమతను ఉపాధ్యాయులు, సిబ్బంది, అంగనవాడిటీచర్లు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాఠశాల యందు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో సమత దంపతులకు శాలువాలతో పూలమాలలు వేసి సన్మానించారు.విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా విద్యాబోధన కొనసాగించిన సమత అందరి మన్ననలు పొందారని వక్తలు తెలిపారు. బదిలీపై వెళ్లిన పాఠశాలలో కూడా విద్యా ర్థుల అభ్యున్నతే ధ్యేయంగా విద్యాబోధనను కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొంది, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు,ప్రాథమిక పాఠశాల(మెయిన్),కొలిమిగుండ్ల ప్రాథమిక పాఠశాల (ఎస్సీ) ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, సుంకన్న, ఉపాధ్యాయులు బాదుల్లా, నాగేశ్వరుడు విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని రాంపల్లె గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు తోపుల నరసింహులు(56) మృతి పార్టీకి తీరని లోటని మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నరసింహులు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నరసింహులు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, వైసీపీనాయకులు నరసింహ, రామకృష్ణ, మేకల రఘురామయ్య, నరసింహా రెడ్డి, వెంకట రామిరెడ్డి, పాల్గొన్నారు.

తూనికలు కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో తూనికలు కొలతలశాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టరు ఖాజాఉసేన్ ఆధ్వర్యంలో చాగలమర్రి పట్టణంలో తనిఖీ చేపట్టారు. స్థానిక ముత్యాలపాడు బస్టాండు ఆవరణలో ఐదు చోట్ల తనిఖీ చేపట్టగా మూడు చోట్ల సక్రమంగా లేక పోవడంతో జరిమానాలు వేయడం జరిగిందని తెలిపారు. దుకాణాల్లో సరైన నిబంధనలు పాటించని వారు, కాటాలకు. లైసెన్సులు లేని వారికి జరిమాన విధించడం జరిగిందని వివరించారు. అధికారులు చాగలమర్రిలో తనిఖీ చేస్తుండడం తెలుసుకొని వెంటనే దుకాణాలన్నీ మూతవేసేశారు. టెక్నికల్ అసిస్టెంట్ హనుమాన్ సింగ్ పాల్గొన్నారు.

తనిఖీల సమాచారంతో దుకాణాలు మూసివేత ఎందుకంత భయం...

చాగలమర్రి పట్టణంలో తూనికలు కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) అధికారులు తనిఖీలు చేపట్టారు. కేవలం రెండు మూడు కిరాణా దుకాణాలు తనిఖీ చేయడంతో సమాచారం తెలుసుకుని మిగిలిన దుకాణ దారులు వారివారి దుకాణాలను మూసేశారు. చాగలమర్రి పట్టణంలో కిరాణా దుకాణ దారులకు ఎందుకంత భయం అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి తప్పు, మోసాలు చేయకపోతే దుకాణాలు ఎందుకు మూసేస్తున్నారని. చర్చించుకుంటు న్నారు. తూనికలు కొలతల శాఖ అధికారులు రెండు మూడు దుకాణాల్లో తనిఖీలు చేసి, ధరల విషయంలో తేడాలు ఉన్నాయని తెలుసుకోవడం, ఎమ్మార్పీ, కాటాలలో తేడాలు ఇలా లొసుగులు తెలుస్తుండ డంతో కిరాణా దుకాణాల సంఘం అధ్యక్షుడు వెంటనే అధికారి వద్దకు చేరుకుని మంతనాలు జరిపినట్లు తెలిసింది. ప్రజలకు మోసం చేయకపోతే దుకాణాలుతెరిచిఉంచవచ్చుకదా ప్రజలు చర్చించుకుంటున్నారు.

నిరుద్యోగ సమస్యల పైన అవగాహన కలిగి ఉన్నవారని గెలిపించండి

విశాలాంధ్ర- ప్యాపిలి : రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యాయ పట్టభద్ర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఉద్యమ నాయకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి , పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పోతుల నాగరాజులను గెలిపించాలని సీపీఐ,ఏఐవైఎఫ్,ఎఐఎస్ఎఫ్ నాయకులు విస్తృతప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి, చిన్నపూజర్ల, ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ స్కూల్, పో దొడ్డి, పిఆర్‌పల్లి, హుస్సేనాపురం, కొత్తకోట,పెద్ద పూజర్ల గ్రామాల్లో విస్తృతంగా ఉపాధ్యాయులను సచివాలయ ఉద్యోగస్తులను కలిసి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగ నాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిసర్పంచ్ నక్కి లెనిన్ బాబు, సీపీఐ ప్యాపిలి మండల కార్యదర్శి పీ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రతాప్,రామ్మోహన్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి పిక్కల్లి వెంకటేష్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్ర నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు నిరంతరం ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక నిరుద్యోగ సమస్యల పైన పూర్తి అవగాహన కలిగి ఉన్నవారని అలాంటి వారిని శాసనమండలికి పంపడం పట్ల సమస్యలు ప్రభుత్వం తీసుకుపోయి వారధిగా ఉంటారని వారు అన్నారు. నేడు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అధికార పార్టీకి తొత్తుగా ఆర్జేడి ప్రతాపరెడ్డి వ్యవహరించడం సమాజానికి సిగ్గుచేటని ఉపాధ్యాయులు జరిగే ఎన్నికలను రాజకీయ ఎన్నికలుగా మార్చడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనమని వారు విమర్శించారు.

విశాలాంధ్ర - నంద్యాల : పీడీఎఫ్ బలపరిచిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను మొదటి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని విద్యార్థి, యువజనసంఘాల నాయకులు కోరారు. మంగళవారం నంద్యాల టౌన్ పరిధిలో ఉన్నటువంటి కస్తూర్బా, ప్రభుత్వ స్కూల్లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రిస్వామిలు ప్రచారం నిర్వహించారు.

భూ తగాదా విషయంలో వీఆర్‌ఏ పై దాడి

- ప్రభుత్వ భూమిని అమ్మిన వీఆర్‌ఏ
- వైద్యశాలలో చికిత్స పొందుతున్న వీఆర్‌ఏ

విశాలాంధ్ర - మిడుతూరు : మండలం పరిధిలోని దేవనూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిని గ్రామ వీఆర్‌ఏ ఓ వ్యక్తికి అమ్మడం జరిగింది. ప్రస్తుతం కొన్న వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో 399 సర్వే నెంబర్‌లో తాను పంటలు సాగు చేస్తూ అనుభవంలో ఉన్నానని తన పేరును నమోదు చేయాలని సర్వే అధికారులను అడగగా అందుకు వీఆర్వో భూ రికార్డులలో వీఆర్‌ఏ పేరు ఉందని చెప్పడంతో ఈ దాడి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో మిడుతూరు మండలంలోని దేవనూరు రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 399లో 13 ఎకరాల 28 సెంట్ల భూమి ఉండగా అదే గ్రామానికి చెందిన గ్రామ వీఆర్‌ఏకే.తిరుపాల్ గత కొన్ని సంవత్సరాల క్రితం గౌండ అల్తాఫ్ అనే వ్యక్తికి వీఆర్‌ఏ భూమిని అమ్మడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భూరీసర్వే చేపట్టగా దేవనూరు గ్రామంలో వీఆర్వో,సర్వే అధికారుల సమక్షంలో భూ సర్వే నిర్వహిస్తున్నారు. గౌండ అల్తాఫ్ రీ సర్వేలో తన పేరు నమోదు చేయాలని వీఆర్వో సోఫీ సాహెబ్‌ను కోరగా నువ్వు అనుభవంలో ఉన్నావు రికార్డులలో మాత్రం వీఆర్‌ఏ తిరుపాల్ పేరు ఉందన్నారు. ప్రస్తుతం నువ్వు కొనుగోలు చేసినట్టు అగ్రిమెంటు తీసుకొని వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. దీంతో మనస్థాపానికి గురైన గౌండ అల్తాఫ్ వీఆర్‌ఏ తిరుపాల్‌పై మంగళవారం దాడి చేశారు. వైద్య చికిత్సల కోసం వీఆర్‌ఏను మిడుతూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై మిడుతూరు ఎస్సై మారుతి శంకర్ దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గ్రామంలో రెవెన్యూ శాఖకు ఆయువుపట్టు అయిన గ్రామ వీఆర్‌ఏ ప్రభుత్వ భూములను అమ్మడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

మెప్మా కార్యాలయంలో అక్రమాలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని మెప్మా కార్యాలయంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి మెప్మా మరియు యూనిసెఫ్ ఆధ్వర్యంలో పరిశుభ్రతే లక్ష్యంగా ఏర్పాటు చేసినటువంటి హ్యాండ్ వాష్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మెప్మా సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ ను ప్రారంభించారు తప్ప ఆది ఇప్పటివరకు నిరుపయోగంగా ఉందని ప్రజలకు దానిపై అవగాహన కల్పించడంలో మెప్మా సిబ్బంది విఫలం చందారన్నారు. నిరుపేదల కోసం ఉద్యోగాలు చేయాలే తప్ప రాజకీయం చేయడం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల మహిళల నుండి వసూలు చేస్తున్నట్టు సాక్షాదారాలతో మా దృష్టికి వచ్చాయన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బంది ఇష్టానుసారంగా చేస్తే సహించేది లేదని ఇప్పటికైనా మెప్మా సిబ్బంది సరైన సమాచారం ప్రజలకు ఇవ్వకపోతే వీరిపై ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు లాలు మోహన్ రవి శంకర్ వర ప్రసాద్, కాటెపోగు చిన్న రాజు, వార్డు ఇంచార్జ్‌లు పి.రమేష్, అబ్దుల్లా, పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి గృహసారథులు కృషి చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రజల్లో వైయస్సార్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు తెలియజేస్తూ మరింత సమర్థవ ంతంగా నిర్వహించేందుకు, పార్టీ బలోపేతానికి, విజయానికి గృహ సారథులు కృషి చేయాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి కోరారు. ఇందులో భాగంగా నంద్యాలలో గృహ సారధులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. వారికి దిశా నిర్దేశం, బాధ్యతలు తదితర అంశాలపై విశ్లేషణ చేశారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో వైయ స్సార్ పార్టీపై మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించేందుకు గృహసారథులను ఏర్పాటు చేశామన్నారు. వారికి శిక్షణ అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గృహ సారథులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ మాభున్నీసా, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్, పాంమ్ షావలి,కౌన్సిలర్లు,వైఎస్ఆర్సిపినాయకులు,కో ఆప్షన్ సభ్యులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బిసి రాజారెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని భానుముక్కల పెద్దమ్మ దేవర సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజా రెడ్డి. మరియు వారి అభిమానుల పిలుపుమేరకు ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు పలకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భానుముక్కల వార్డు మెంబర్ పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, టిడిపి అభిమానులు బిసి అభిమానులు పాల్గొనడం జరిగింది.

వైసీపీ విధ్వంసం దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర - నంద్యాల : కృష్ణాజిల్లా గన్నవరంలో వైసీపీ కార్యకర్తలు, గుండాలు రౌడీలు రెచ్చిపోయి టీడీపీ కార్యాలయంలోని వస్తువులను ధ్వంసం చేసి వాహనాలకు నిప్పు పెట్టడం దుర్మార్గమైన చర్యగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ టీడీపీ నాయకుడు ఏవి సుబ్బారెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లా డుతూ వైసీపీ గుండాలు పోలీసుల సమక్షంలోనే నినాదాలు చేస్తూ విధ్వంసం సృష్టించడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కత్తులు, రాడ్లు తీసుకొని వైసీపీ రౌడీలు ఇష్టానుసారంగా చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం ఏమిటని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రక్షణ కరువైందని వైసీపీ గుండాలు వారిని టార్గెట్ చేస్తూ భయభ్రాంతు లకు గురి చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ శ్రేణులకు అండగా వెళ్లిన పట్టాభిపై వైసీపీ నాయకులు దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాభిని అదే వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎక్కడ ఉంచారో తెలియదని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీది ప్రజాస్వామ్య పాలన కాదని విధ్వంసపాలనగా అభివర్ణించారు.

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేసి, కారుకు నిప్పు పెట్టిన ఘటనపై టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో స్పందించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాల దాడిని, వాహనాలను తగులబెట్టిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్టు శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు, మాజీ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవెళ్ళ మురళి, శ్రీశైలం నియోజకవర్గ కన్వీనర్ బన్నూరు రామలింగ రెడ్డి, మాజీ శ్రీశైల దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు వంగాల శివ రామిరెడ్డి లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చుతున్న జగన్ ఆ మంటల్లో కాలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. వైసీపీ ఉన్మాదులు అరాచకాలు చేస్తుంటే పోలీసులు ఏ గాడిదలు కాస్తున్నారని చంద్రబాబు నిలదీశారు. శ్రీశైలం మండల అధ్యక్షులు బెంజ్మెన్, మండలం అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, వెలుగోడు మండలం అధ్యక్షుడు అన్నారపు శేషిరెడ్డి, క్లస్టర్ ఇంఛార్జిలు శ్రీనివాస రెడ్డి, మల్లికార్జున రెడ్డి, షహబుద్దిన్, మల్లేశ్వర రెడ్డి, లింగారెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు అబ్దుల్లాపూరం బాషా, ఫక్రుద్దిన్, నాయకులు కృష్ణాపురం శివారెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొత్తపల్లి : టిడిపి ఆఫీసులపై నాయకులపై దాడులు చేసిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని టిడిపి మండల నాయకులు కె.వి శివారెడ్డి నాగ శేషన్న మాజీ కొలను భారతి చైర్మన్ లింగస్వామి గౌడు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అధికారం వచ్చాక దాడులు పెరిగిపోయాయి అన్నారు. క్రమశిక్షణకు మారుపేరు టిడిపి గుండాయిజంకి మారు పేరు వైసీపీ అన్నారు. దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.టిడిపి నాయకులు శేఖర్ శంకర్ పలువురు ఉన్నారు.

ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మండలంలోని ప్రముఖ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర దేవస్థానంలో ఈ నెల 17నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం ధ్వజా అవరోహణంతో ఘనంగా ముగిశాయి. ఉదయం శివదీక్ష విరమణ, సాయంత్రం తెప్పోత్సవం నాగవల్లి వసంతోత్సవం ధ్వజ అవరోహణతో ఈ ఉత్సవాలు ముగిశాయి. సుమారు ఐదు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలల్లో స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.శివదీక్ష విరమణ,నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక అధికారి హరిచంద్ర రెడ్డి, సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు.

గ్రామ సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాలు 1,2లను ఎంపీడీవో సుబ్బరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పుస్తకమును ఆధారం చేసుకుని సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్,బయోమెట్రిక్ అటెండెన్స్‌లపై సిబ్బందికే ఆయన పలు సూచనలు చేశారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు సుబ్బరాయుడు,హరికృష్ణ సిబ్బంది ఉన్నారు.

పాడి రైతులకు పశుగ్రాస చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లి : కర్నూలు మిల్క్ యూనియన్ విజయ డైరీ ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా బనగానపల్లె యూనిట్ పరిధిలోని పలు గ్రామా లలో పాడి రైతులకు పశుగ్రాస సబ్సిడీ చెక్కులను యూనిట్ మేనేజర్ పి మధుసూదన్ బాబు 93500 విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ శ్రీనివాస్ రెడ్డి ,ఈ చంద్రశేఖర్, బి చంద్రశేఖర్ రెడ్డి, జి సురేష్, పి తిరుపతయ్య, ఎన్ ప్రసాద్ మొదలు ఏజెంట్లు పాల్గొనడం జరిగింది.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - వెలుగోడు : మండల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్‌ను మంగళవారం ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. అధ్యక్షుడుగా వి.రామకృష్ణ, అధ్యక్షుడుగా సామన్న, ఉపాధ్యక్షులుగా సత్యవేదమణి, షకీర్ అహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా కె.జాకిర్ హుస్సేన్, ఆర్థిక కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, కార్యదర్శులుగా జె.ఎం.డి రఫీ, సౌభాగ్యమ్మ,రఘుస్వామి, జుబైద్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సామన్న, నాగస్వామినాయక్, కె.జాకీర్ హుస్సేన్, జెఎండి రఫీ. తదితరులను ఎన్నుకున్నారు.వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల లోపు విద్యార్థుల పాఠశాలలను మూసివేయడం తగదని, పి.ఎస్, ఏ. పిజిఎల్వి లోన్లు, డిఎలు, సరెండర్ లీవ్‌లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మాతృభాషను విస్మరిస్తే కన్నతల్లిని విస్మరించినట్లే

విశాలాంధ్ర -రుద్రవరం : విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు మాతృభాషను విస్మరిస్తే కన్నతల్లిని విస్మరించినట్లేనని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తువ్వపల్లె తిప్పపై ఉన్న ఏపి మోడల్ పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు మాతృభాష పై పలు పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది కిరణ్ కుమార్, వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక వాసవి డిగ్రీ కళాశాలలో మహిళా ఆర్థిక అక్షరాస్యత పై పొదుపు లక్ష్మి మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళలు పొదుపుతో పాటు బ్యాంకులో డిపాజిట్స్ చేసకోవాలని సూచించారు. అలాగే జీవనోపాధులను ప్రతి మహిళ పెంపొందించుకోవాలన్నారు. నంద్యాల,ప్రకాశం జిల్లాలలో 75 ఏపిజీబి బ్రాంచీలు ఉన్నాయన్నారు.రూ 2400 కోట్లు డిపాజిట్లు, 2575 కోట్ల రూపాయలు వివిధ రకాల రుణాలు, రూ 4975 కోట్లతో వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయన్నారు.చాగలమర్రి బ్రాంచి లో రూ 44 కోట్ల డిపాజిట్స్ ఉన్నాయని,రూ 52 కోట్ల ఋణాలు ఇచ్చామన్నారు.అన్ని బ్యాంకుల కంటే ఏపిజీబిలో డిపాజిట్స్ పై వడ్డీ శాతం అధికమన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సరళ రుణ కేంద్రాన్ని ఏర్పాటు చేసామని దీని ద్వారా గృహాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మేనేజర్ సురేష్ కుమార్,పీల్డ్ ఆఫీసర్ ఈశ్వర రెడ్డి,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలను పరామర్శించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలం పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి(టీచర్) (75 సం:)అకాలమరణం చెందినందున ఆయన భౌతికయానికి నివాళులర్పించి,అదే గ్రామానికి చెందిన కాచిరెడ్డి శివ పుల్లారెడ్డి గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుడగా బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టీడీపీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శాంతి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆలూరు : మొలగవల్లి ప్రభుత్వ వైద్యశాల యందు పనిచేస్తున్న డాక్టర్ శాంతి పై చర్యలు తీసుకుని కొత్త డాక్టర్లను నియమించాలని సీపీఐ నాయకులు ఆదోని డిఎంఅండ్ హెచ్ఓకు మంగళవారం వినతిపత్రం అంద చేశారు. మొలగ వల్లి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు విధులకు రావడం లేదని తెలిపారు. మొలగవల్లి గ్రామం మండలం లోని అతిపెద్ద గ్రామమని ఈ గ్రామములో అనేక రకాల వ్యాధులతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. వైద్యులు లేక రోగులు ఇబ్బందులకు గురిఅవుగు న్నారని తెలిపారు. 15రోజుల క్రితం స్పందనకు మొలగవల్లి వైద్యశాలను సర్పంచ్ మోహన్‌రాజు,రామాంజనేయులు, చంద్రకాంత్‌రెడ్డి, రంగన్న, ఉపసర్పంచ్ రంగన్న కూడా ఆస్పత్రిని సందర్శించి అక్కడ పరిస్థితులను తెలుసుకోవడం కూడా జరిగిందన్నారు. తమ ఫిర్యాదు మేరకు అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ ఆసుపత్రిని సందర్శించి విచారించడం కూడా జరిగిందన్నారు. ఆమెపై తక్షణమే చర్యలు తీసుకోని వేరే వైద్యులను నియమిం చాలని కోరారు. చర్య తీసుకోని పక్షంలో జిల్లా స్థాయిలోనూ ఈ సమస్యపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా నాయకులు అజయ్‌బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మీ రెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కాకా భూపేష్, ఆదోని మండల కార్యదర్శి బసాపురం గోపాల్, ఆదోని పట్టణ కార్యదర్శి సుదర్శన్, ఆదోని మండలం మాజీ కార్యదర్శి కల్లుబావి రాజు,సీపీఐ ఆలూర్ మండల కార్యదర్శి రామాంజనేయులు, మొలగవల్లి గ్రామ సీపీఐ నాయకులు వడ్డే రంగన్న,చంద్రకాంత్‌రెడ్డి,గౌలవెంకటేశులు, శ్రీరాము లు, కమ్మరంగడు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప డిమాండ్ చేశారు. మంగళవారం లేబర్ కార్యాలయంలోని డీసీఎల్‌కి వినతిపత్రం అందచేశారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డిసి రెహమాన్, నగర అధ్యక్షులు రేణుక, కృష్ణ ,ఇరిమియా,మహమ్మద్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కార్య దర్శి మునెప్ప మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు 2018 నుండి సాధారణ మరణం ప్రమాద మరణం పెళ్లి కానుకలు ప్రసవం అయినా వారికి రావలసిన అన్ని క్లెయిమ్స్ ఆగిపోవడం వలన భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. భవన నిర్మాణ సంక్షేమ చట్టంలో సభ్యులుగా చేరుటకు నమోదు చేసిన అనేకమంది భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు పెండింగ్ లో ఉన్న కార్మికులకు అన్ని రకాల క్లెయిమ్‌లు విడుదల చేయాలని ,సంక్షేమ చట్టం నమోదుకు అప్లై చేసిన ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డులను వెంటనే ఇవ్వాలని, వైయస్సార్ పెళ్లి కానుకను ఎటువంటి విద్యార్హత లేకుండా పరిహారం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భవననిర్మాణ కార్మికులకు క్లెయిమ్‌లు కార్మికులకు ఇవ్వలేదని వారన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించా లని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికుల కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

యోగ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

విశాలాంధ్ర - కర్నూలు : యోగా క్రీడాకారులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా క్రీడా శాఖ సీఈవో పివి రమణ అన్నారు. మంగళవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బెంగళూరు 1వ అంతర్జాతీయ యోగా ఫెస్టివల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు సీఈఓ స్పోర్ట్స్ కిట్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా సిఈఓ రమణ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు 9మందికి పైగా అంతర్జాతీయ వేదిక లపై ప్రదర్శనలు ఇచ్చేందుకు ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణం అన్నారు. 21,22వ తేదీలలో ఆన్లైన్ వేదికగా కర్నూల్ క్రీడాకారులు అంతర్జాతీయ యోగా ఫెస్టివల్‌లో పాల్గొంటున్నారుని రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

విశాలాంధ్ర-ఆదోనిటౌన్ : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు అరసం జిల్లా అధ్యక్షులు ప్రహల్లాద్ తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ స్మారక పురపాలకొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హలీం సిద్దికి తెలుగు తల్లి చిత్రపటాన్ని పూలమాల తో అలంకరించారు. అనంతరం అరసం జిల్లా అధ్యక్షులు ప్రహల్లాద్, ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన మాతృభాష కళ్ళు అయితే పరభాష కళ్లద్దాల వంటిదని, మాతృభాష మీద పట్టు ఉంటే పరభాషలు నేర్వడం సులభతరం అవుతుందన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు రామయ్య,సుధాకర్,వెంకటేష్, కోటన్న,లోక్యనాయక్,రమణ పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రబీలో పంటలు సాగు చేసిన రైతులందరూ ఆర్బీకేలలో ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ వరప్రసాద్ అన్నారు. మంగళవారం పెద్దకడబూరులోని వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడు తూ రబీలో సాగు చేసిన పంటల నమోదుకు ఈ నెల 25లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రబీ సీజన్లో అనగా అక్టోబర్ 2022తరువాత పంటలు వేసిన రైతులందరూ మండలంలోని తమకు సంబందించిన ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల దగ్గరకు వెళ్లినట్లయితే రైతు భరోసా కేంద్ర సిబ్బంది మీ యొక్క పంట నమోదు చేసి ఈకేవైసీ కూడా చేయిస్తారని తెలిపారు. రైతు తాము తీసుకున్న రుణాలకు సున్నా వడ్డీ వర్తించడంతోపాటు రైతు తమ పంటను మద్దతు ధరకు అమ్ము కోవటం, అతివృష్టి అనావృష్టి వల్ల దెబ్బతిన్న పంటలకు భీమా వర్తింపు, పంట నష్టం వర్తించాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. పీఎం కిసాన్ పథకమంలో లబ్ధిదారులందరు ఈకేవైసీ తప్పనిసరి అని, కావున తదుపరి విడతలలో డబ్బులు జమ కావటానికి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు.

సారా విక్రయితలు అరెస్ట్

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుందలో అక్రమ సార అమ్మే విక్రయి తులను అరెస్టు చేశామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ మంగళవారం తెలిపారు. ఎల్ఎల్సి దిగువ కాలువ వద్ద పోలీస్ గస్తీ నిర్వహిస్తుండగా సారా విక్రయి తలైన జంజాలి మల్లయ్య,బసవరాజు,గంగాధర్ వద్ద 96టెట్రా ప్యాకెట్లు దొరికాయని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ముద్దాయిలను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సైఅబ్దుల్ జహీర్ పేర్కొన్నారు.

అభివృద్ధి కెఈ కుటుంబంతోనే సాధ్యం

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : బీసీ నాయకుడు కేఈ శ్యాంబాబుతోనే బీసీ అభివృద్ధి సాధ్యమని ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ. కులస్తులు ఆయనకు మద్దతుగా నిలవాలని మద్దికేర మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పెరవలి రామాంజనేయులు. టౌన్ ప్రెసిడెంట్ గద్దం రామాంజని. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పారా విఠోబా. బసినేపల్లి ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దికేరలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో బీసీ అయినటువంటి మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి. నేతృత్వంలో జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులస్తుల కు పెద్దగా ఉంటూ వారి బాగోగుల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అదేవిధంగా ఇప్పుడు పెద్దాయన కుమారుడు పత్తికొండ తెదేపా నియోజక వర్గ ఇన్చార్జ్ కేఈ శ్యాంబాబు ఈ కులాలు బాధితులు బాగోగులు చూసుకో వడం కోసం నిరంతరం తపిస్తున్నారన్నారు. ఎస్సీ లక్ష్మన్న. కురువ ఆనంద్ కురువ ఎర్రిస్వామి. బోయ రామాంజనేయులు. చకాల శివ. బోయ హనుమంతు. రవితేజ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతను అభ్యసించిన ఇభా ఫాతిమా

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ముస్లిం మైనార్టీ మహిళ ఇభా ఫాతిమా భగవద్గీతను అభ్యసించి మతాలు వేరైనా దేశమంత ఒక్కటే అని చాటి చెప్పింది. మంగళవారం ద్వారక ఫంక్షన్ హాల్‌లో పెద్ద హరివాణం గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పెద్ద హరివరం గ్రామంలో ఈనెల 25న శ్రీ కాశీ విశ్వనాథ స్వామి,ఆంజనేయ స్వామి దేవాలయంలో 16వ రథోత్సవ ఆహ్వానం సందర్భంగా గ్రామ ప్రజలకు భగవద్గీతం విధి విధానాలపై మేధావులు,భగవద్గీత పండిన వారి చేత తిలకించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇభా ఫాతిమా చేత ప్రజలకు వినిపించడం జరుగుతుందన్నారు. ఇబా ఫాతిమా భగవద్గీత 2018లో ప్రారంభించి మూడు నెలల్లో పూర్తి చేసి 700 శ్లోకాలను అనువదించడం జరిగింది. భగవద్గీతను ఉర్దూ,హిందీ, ఇంగ్లీష్ భాషలలో అనువదించి తన మేధస్సును చాటుకుంది.ఇబా ఫాతిమా మాట్లాడుతూ చిన్న సమస్యలకు పెద్దపెద్ద తగాదాలు చేసుకుని కుటుంబా లను చిన్నభిన్నం చేసుకోకూడదు.భగవద్గీత,కురాన్ చదవాలని తెలియజేశా రు. కురాన్‌లో ఉన్న వాక్యాలు భగవద్గీతలో ఉంటాయన్న విషయం అర్థమ వుతుందన్నారు. విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు శివన్న పాల్గొన్నారు.

నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

విశాలాంధ్ర- పెద్దకడబూరు : నాడు నేడు కింద జరుగుతున్న భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ మల్లయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం మండల పరిధి లోని కంబలదిన్నె, కంబదహాల్, బసలదొడ్డి, పెద్దకడబూరు గ్రామాల్లో జరుగుతున్న రెండో విడత కింద మంజూరైన నాడు నేడు పనులను పంచా యతీ రాజ్ శాఖ ఏఈ మల్లయ్య పరిశీలించారు. వారు మాట్లాడుతూ నాడు నేడు కింద మండలానికి 28 పాఠశాలలకు అదనపు తరగతి గదులు మంజూరు అయినట్లు తెలిపారు. భవనాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు,సచివాలయాలను పరిశీలించి ర్మాణాలను వేగ వంతం చేయాలనిసూచించారు.ప్రధానోపాధ్యా యులు వెంకటేశ్వర్లు, ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు,రంగన్న,మూర్తి,శ్రావణి,యాస్మిన్,తేజస్విణి పాల్గొన్నారు.

24న రథోత్సవం

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలోని నేరనికి తండాలో 24న మునిస్వామి చౌక స్వామి దేవరకుంభపోత్సవాలు రథోత్సవాలు ఘనంగా జరుగుతాయని గ్రామ పెద్దలు మంగళవారం తెలిపారు. 24న ఉదయం 8 గంటలకు గంగమ్మ పూజ సాయంత్రం ఐదున్నర గంటలకు స్వామివారి రథోత్సవం జరుగుతుందని అన్నారు. 25న తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారి దేవర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరుగుతుందని అన్నారు. రథోత్సవం దేవర పూజా కార్యక్రమాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే వ్యక్తులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - కోడుమూరు : శాసనమండలి ఎన్నికల్లో ప్రజా సమస్యల పరి ష్కారం తోపాటు అన్ని వర్గాల ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తులను శాసన మండలికి ఎన్నుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య కోరారు.మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రైవేట్ కళాశాలలు, గ్రామ సచివాల యాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కత్తి నరసింహా రెడ్డి,పోతుల నాగరాజులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహిం చారు. గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ అనేక వర్గాల ప్రజా సమ స్యల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.ఈ నేపథ్యంలో ప్రజా గొంతుకలైన ఉద్యమ సారథులు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని కోరారు.అధికార పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఉన్నత పదవుల్లోనున్న అధికారులు అడ్డదారుల్లో ప్రచారం నిర్వహించడం చాలా సిగ్గుచేట న్నారు.అర్జెడి ప్రతాపరెడ్డి,ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రసాదరెడ్డి లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి దేవేంద్ర గౌడ్,సురేంద్ర ఏఐఎస్ ఎఫ్ మండల నాయకులు సిద్దు,ఉదయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందవరం : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిమిత్తం నందవరంలో కార్మిక, విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళ వారం సమావేశం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప. సిఐటియు జిల్లా నాయకులు రాముడు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు,జిల్లా కమి టీ సభ్యులు నాగప్ప. తిమ్మప్ప. బొజ్జన్న. స్వచ్ఛ భారత్ నాయ కులు శాంత ప్ప. విజయకు మార్. రవిరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ గొంతుకలను గెలిపించుకొని శాసనమండలికి పంపుదామని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, కార్యాలయాలు, సచివాలయాలలో పట్టభద్రులను, ఉపాధ్యాయు లను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, రమేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గెలుపునకు కృషి చేద్దామని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న పిలుపునిచ్చారు. మంగళ వారం ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులు ఇద్దరూ ఉపాధ్యాయులు, ఉద్యమ నేపథ్యం ఉన్న నాయకులని, ఎస్టియు,యుటిఎఫ్, వామపక్ష ప్రజా సంఘాలు బలపరుస్తున్న వీరిద్దరిని శాసనమండలికి పంపుదామని పిలుపుని చ్చారు. మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యా యులు, పట్టభద్రులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధా న్యత ఓటును వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టియు నాయకులు బి.సుంకన్న, చంద్రశేఖర్ రెడ్డి, బలరాం పాల్గొన్నారు.

పాఠశాలలో అపరిశుభ్రత - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : అదొక ప్రభుత్వ పాఠశాల ఆ పాఠశాలలో సుమారు సిబ్బంది, విద్యార్థుల సంఖ్య నూరు వరకు ఉండవచ్చును. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్దే వీధి ముఖ ద్వారమున గల కాలువ గ్రామం మొత్తం నుండి వచ్చిన చెత్తాచెదారం,కళేబరాలను చచ్చినవి, బ్రతికినవి అన్నిటినీ మోసుకొని వస్తుంది.ఈకాలువ సరిగ్గా పాఠశాల ముం దుకు రాగానే ఒక మలుపు ఉన్నది. పారిశు ద్ధ కార్మికులు శుభ్రం చేయకపోవడంతో ఆ మలుపు వద్ద కాలువ నుంచి వచ్చినవి అన్ని పేరుకుపోయి దిబ్బలా తయారవుతుంది. అంతేకాకుండా ఈ పాఠశాల ముందు వెళ్లేటటువంటి ప్రజలందరూ ముక్కును మూసుకొని వెళ్తూ ఉంటారు. వారు పాపం ఈ పాఠశాలలో ఉన్న పిల్లలు ఎలా ఉంటారో ఈ దుర్గంధాన్ని ఎలా భరిస్తారో అని వాపోతుంటారు. ఆ ప్రాంతంలోని ప్రజలు కూడా ఈ కాలువ వల్ల మా ఏరియాలో దోమల బెడద ఎక్కువైందని ఎవరు ఈ కాలువ గురించి పట్టించు కోరని పదేపదే అంటుంటారు. పంచాయితీ సిబ్బంది సంవత్సరంలో ఒకటి లేదా రెండు సార్లు మొక్కుబడిగా పైపైన శుభ్రం చేసి వెళ ంటారు.కాలువ నుండి మురుగు బయ టికి తేలుతూ ఉంటుంది. అయినా ఏ నాథుడు వచ్చి దీనిని శుభ్రం చేయరు.చివరకు స్వచ్ఛ భారత్ సిబ్బంది కూడా ఊరులో ఉన్న చెత్తాచెదా రాన్ని ఎత్తుకొని వచ్చి పాఠశాల ముందు పడ వేసి వెళ్తారు.శుభకార్యాలు అశుభకార్యాలు జరిగిన తర్వాత మిగిలిన వాటన్నిటినీ తెచ్చి పాఠశాల ముందుగల ప్రాంతంలో ఎవరు అడగరు అన్నట్లు పడవేసి వెళ్తుంటారు. ఇదే విషయమై పాఠశాల సిబ్బందిని అడగగా మేము పంచాయతీ సిబ్బం దికి చాలాసార్లు చెప్పామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి ఆ కాలువను పరిశుభ్రం చేయగలరని ఆ ప్రాంతంలోని ప్రజలందరూ విజ్ఞప్తి చేస్తున్నారు.

తెదేపా కార్యాలయం పై దాడులు చేయడం తగదు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేయడం మంచి పద్దతి కాదని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. మంగళవారం గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా కర్నూల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర నేతలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్, పార్లమెంటు అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రజలెవ్వరూ దీన్ని హర్షించరన్నారు. ప్రజలన్నీ గమనిస్తూ ఉంటారని సరైన సమయంలో సరైన విధంగా స్పందిస్తార న్నారు. ఇక సీఎం జగన్ క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకోవాలని కోరు తున్నట్లు చెప్పారు. పార్టీ సీనియర్ నేతలు, కార్పోరేటర్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : రాష్ట్రంలో అరాచక, అనాగరిక పాలన సాగుతుందని ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బి వి జయనాగేశ్వర రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక త్వం, రాక్షసత్వంతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తున్న విషయం నిన్న గన్నవరం ఘటనతో మరోసారి బట్టబయలైందని పేర్కొన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో రాష్ట్రం రావణకాష్టంలా మారుతున్నదని పేర్కొన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు కుటుంబంలోని మహిళలపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీసీ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నేత దొంతు చిన్న ఖండించడం జరిగిందరాంరకె. దొంతు చిన్నా పై కక్ష కట్టి రౌడీ మూకలతో దాడి చేయించి సామాగ్రిని ధ్వంసం చేసి కుటుంబ సభ్యులను బెదిరించారని ఆరోపించారు. అక్కడితో వదలకుండా గన్నవరం టీడీపీ కార్యాలయం పై వంశీ తన అనుచరులు, రౌడీ మూకలతో విచక్షణా రహితంగా దాడి చేయించి టీడీపీ కార్యాలయంలోని సామాగ్రిని ధ్వంసం చేసి మారణహొమం సృష్టించారని తెలిపారు. ఎమ్మెల్యే వంశీ అండ చూసుకున్న రౌడీ మూకలు ప్రశాంతంగా ఉన్న గన్నవరంలో అలజడి రేపి, కత్తులు, కర్రలు, ఇనుప రాడ్లు, రాళ్లు చేతబట్టి జాతీయ రహదారిపై స్వైరవిహారం చేసి అక్కడున్న ప్రజలను భయ భ్రాంతులకు గురి చేశారన్నారు. పట్టపగలు టీడీపీ కార్యాలయంపై దాడి చేయడంతోపాటు పార్టీ నాయకులు, కార్య కర్తలపై కత్తులు, కర్రలతో విచాక్షణారహితంగా కొట్టి తిరిగి టిడిపి నేతలపైన కేసులు పెట్టడం దుర్మార్గం అని పేర్కొంటూ అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై వైసీపీ శ్రేణులు దాడి చేయడం తగదని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్ లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శిం చారు. సమాజంలో చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడం బాధాకరమన్నారు. గన్నవరం తెదేపా కార్యాలయం పై దాడి చేసిన నిందితుల పై తక్షణమే కేసు నమోదు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ సంజప్ప, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ చౌదరి, నాయకులు బిటి గోవిందు, గుడిసె నరసింహులు, వాకిట శ్రీనివాసులు, తిప్పన్న, శ్రీనివాసులు గౌడ్, రజాక్, మీరా హుస్సేన్, జానకమ్మ, సురేంద్ర పాల్గొన్నారు.

అధికారులకు రైతులు సహకరించండి

విశాలాంధ్ర-సి.బెళగల్ : ఆయా గ్రామాల్లో జరుగుతున్నటువంటి భూ సర్వే వెరిఫికేషన్ కు రైతులు సహకరించాలని తహసిల్దార్ శివ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో జరుగుతున్నటువంటి భూ సర్వేను ఆయన పరిశీలించి అనం తరం తహసిల్దార్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండల పరిధిలోని తొమ్మిది రెవెన్యూ గ్రామాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గ్రామాల్లో జరుగుతున్నటువంటి ఫీల్డ్ వెరిఫికేషన్కు రైతులు సహకరించి మీ భూమికి సంబంధించినటువంటి వాటిని జిరాక్స్ కాపీలతో మీ పొలాల దగ్గరకు వెళ్లి రెవెన్యూ అధికారులకు సహకరించా లని ఆయన రైతులను కోరారు. తహసిల్దార్ శివశంకర్ నాయక్‌తో పాటు డిప్యూటీతహసిల్దార్‌విఆర్వోలుజాకీర్,రఫీ,శేఖర్,అక్బర్‌హుస్సేన్, తిరుపాల్, సోమేశ్, సర్వేయర్లు తదితర రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను పెంచి ఐసిడిఎస్‌ను పరిరక్షించాలి

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : వచ్చేనెలలో అసెంబ్లీ సమా వేశాల్లో ప్రవేశ పెట్టే రాష్ట్ర బడ్జెట్లో ఐసిడిఎస్ కు బడ్జెట్ ను పెంచి పరిరక్షించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ గౌరవ అధ్యక్షులు టి.వీరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ గ్రాడ్యుటీ ను ఆంధ్రప్రదేశ్ లో తక్షణమే అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు పక్క రాష్ట్రంలో ఇస్తున్నటువంటి వేతనం కంటే వెయ్యి రూపాయలు పెంచి ఇస్తామని ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పాదయాత్రలో ప్రకటన చేశారు కానీ ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. తక్షణమే అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కి వేత నాల పెంపుదల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ నిర్వహించ డానికి సరిపోయేంత బడ్జెట్ ను కేటాయించాలనే సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఐసిడిఎస్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమంలో వర్కర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఏపీ అంగన్వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ కార్యదర్శి శారద, కోశాధికారి గీత,నాయకులు ప్రభావతి పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి యువకుడు మృతి

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరు - కర్నూలు రహదారిలో ప్యాలకుర్తి గ్రామ సమీపంలో నున్న సాయిబాబా గుడి దగ్గర ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ప్రమాదంలో పరమేష్ అనే యువకుడు మృతి చెందాడు. పోలీ సులు,స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కోడుమూరు పట్టణంలోని పెద్ద బోయగేరికి చెందిన హమాలి కార్మిక సంఘం నాయ కుడు బోయ బజారి పెద్ద కుమారుడైన పరమేష్(19) మంగళవారం ఉదయం వాము సంచులను టాటా ఏస్ వాహనంలో లోడు చేసుకొని కర్నూలు మార్కెట్‌లో విక్రయించేందుకు మరో ఇరువురితో కలిసి వెళు న్నారు.టాటా ఏస్ వాహనం ప్యాలకుర్తి గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడి రోడ్డుప్రమాదం జరిగింది. దీంతో వాహనంలో వాము సంచులపై ఉన్న ముగ్గురు యువకులలో ఒకరు ప్రమాదం నుంచి తప్పించుకోగా, పరమేష్ అనే యువకుడు ప్రమాదం భారిన పడి అక్కడి కక్కడే మృతి చెందాడు. మరో యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు,బంధువులు స్థానిక ప్రభు త్వాసుపత్రికి చేరుకొన్నారు.పరమేష్ కుటుంబానికి ఆసరాగా ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా కూలీ పని చేస్తూ,తమకున్న పొలంలో వ్యవసా యానికి తండ్రికి చేదోడు వాదోడుగా ఉన్నాడు.పరమేష్ మృతదేహా నికి పోస్టుమార్టంనిర్వహించి,మృతదేహాన్నికుటుంబసభ్యులకు అప్పగించారు.

మృతి చెందిన పరమేష్ కుటుంబాన్ని పరామర్శించిన గిడ్డయ్య : కోడుమూరు పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఆటో బోల్తా పడి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన పరమేష్ కుటుంబాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పరామర్శించారు.రోడ్డు ప్రమాదంలో మం ణించడం దురదృష్టకరమన్నారు.బజారి కుటుంబానికి ఇది తీరని లోటని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.ఆయన వెంట జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ,మండల కార్యదర్శి బి రాజు,పట్టణ కార్యదర్శి ఏ రాముడు,సీనియర్ నాయకులు బి మునిస్వామి,దూళ్ళ భాస్కర్,పట్టణ సహాయ కార్యదర్శి మధు,హమాలి కార్మికులు,మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.